అక్షరగళం



# వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

**కల్వకుర్తి ఏప్రిల్ 17 (అక్షర గళం)**



తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజిత్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు, మాజీ సర్పంచ్ టి సత్యనారాయణ గౌడ్, ఎస్ విజయ్ కుమార్ ఎండి యూసుఫ్, గ్రామ యువకులు సిహెచ్ రాము, ఏ.అంజి, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదు



గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్

**అక్షరగళం, కుత్బుల్లాపూర్ :**

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ అన్నారు. శుక్రవారం గాజులరామారం సర్కిల్లో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ , అధికారులు ,సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కేటరింగ్ సర్వీసులు నిర్వహిస్తున్న వారి పరిసరాలను పరిశీలించగా ఆహార తయారీ సరఫరా ప్రాంతంలో అపరిశుభ్రమైన , అనారోగ్యకరమైన పరిస్థితులు గుర్తించారు..ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగే పరిస్థితులు ఉన్నందున, కేటరింగ్ సర్వీసులను తక్షణమే ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. సంబంధిత వారిపై జరిమానాలు విధించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి చర్యలు కొనసాగుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలోసి.ఎం.సి అధికారులు ఏ. ఈ. స్వాతి, ఎఫ్. ఎస్. ఓ. పవన్ కుమార్ సిబ్బంధి పాల్గొన్నారు .

## ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన

**కల్వకుర్తి ఏప్రిల్ 17 (అక్షర గళం)**

కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్న భోజనం విరామం సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆర్డీవో జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల నాయకులు ప్రమోద్, చిరంజీవి ఉన్నారు.




## వెల్జాల్లో పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



**కల్వకుర్తి ఏప్రిల్ 17 (అక్షర గళం)**

కల్వకుర్తి మండలంలోని వెల్జాల్ గ్రామంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ గౌడ సంఘం నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్కు ఆహ్వాన పత్రం అందించారు. విగ్రహావిష్కరణకు నియోజకవర్గంలోని గౌడ సోదరులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## సిపిఎస్ రద్దు చేయాలి



**కల్వకుర్తి 17 (అక్షర గళం)**

పి ఆర్ టి యు రాష్ట్ర ప్రభుత్వాలకు శుక్రవారం టిఆర్టి నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ అడిషనల్ కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేయాలని పెండింగ్ బిల్స్ పెద్ద కార్డ్స్ వెంటనే అందించాలని ఆమెకు పేర్కొన్నట్లు నాయకులు పేర్కొన్నారు కార్యక్రమంలో పి ఆర్ టియు నాయకులు ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**కల్వకుర్తి ఏప్రిల్ 17 (అక్షర గళం)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలను అదుపు చేసే విధానాలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాణాలు ప్రణంగా పెట్టి ఆమరణ నిరహార దీక్ష చేసాం...!

ఈ అక్రమ కేసులకు భయపడం...

**బోడుప్పల్, ఏప్రిల్ 17, (అక్షర గళం)**



ప్రాణాలు ప్రణంగా పెట్టి ఆమరణ నిరహార దీక్ష చేసాం ఈ అక్రమ కేసులకు భయపడం అని గోనె శ్రీనివాస్ అన్నారు.బోడుప్పల్ లో కేవలం వక్ఫ్ బోర్డు నిర్ణయాల వల్ల ఇళ్ల స్థలాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న బాధితులకు అండగా నిలుస్తున్న తమ నాయకులపై, పోలీసులు ఒత్తిడితో అక్రమ కేసులు పెడుతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు గోనె శ్రీనివాస్ మండిపడ్డారు.శుక్రవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వక్ఫ్ బోర్డు క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా బోడుప్పల్ వాసులు,బీజేపీ నాయకులు,స్థానిక జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు, ధర్నాలు, వంటా వార్పు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోడుప్పల్ వక్ఫ్ బోర్డు ఆస్తుల వివాదానికి సంబంధించి,తమ ఇళ్ల స్థలాలను వక్ఫ్ బోర్డు పరిధి నుండి తొలగించాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీజేపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు.బోడుప్పల్ పరిధిలోని వక్ఫ్ బోర్డు భూముల సమస్య, దశాబ్దాలుగా స్థిరపడిన దాదాపు 7,000 నుండి 10,000 కుటుంబాల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని,వర్ఫ్ బోర్డు బోడుప్పల్ లో ఎత్తివేయాలని శాంతి యుతంగా ర్యాలీ చేస్తే బీజేపీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టడం దూర్మార్గము ప్రభుత్వం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు.

## అనుమతులు నిల్.. వసూళ్లు ఫుల్!

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (అక్షర గళం)**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి సర్కిల్ అవినీతి తిమింగలాలకు అడ్డాగా మారింది. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం అక్రమార్కులు, అవినీతి అధికారుల జేబుల్లోకి దర్జాగా వెళ్లిపోతోంది. నిబంధనలను గాలికొదిలేసి సర్కిల్ పరిధిలో ఇష్టారాజ్యంగా వెలుస్తున్న భారీ షెడ్లు, అక్రమ నిర్మాణాల వ్యవహారంలో ఏకంగా రూ.72 లక్షల మేర ప్రభుత్వ ఆదాయానికి గండిపడింది. ఎల్ఆర్ఎస్, సిఎంసి డెవలప్‌మెంట్ ఛార్జీలు చెల్లించకుండా ఐదు బడా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఈ అక్రమాలపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బుట్టదాఖలు చేస్తున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే నిర్మాణ స్థలాల వద్దకు హడావుడిగా వెళ్లడం, అక్కడికక్కడే అక్రమార్కులతో చీకటి ఒప్పందాలు చేసుకుని ఫైళ్లను పక్కన పారేయడం అధికారులకు నిత్యకృత్యంగా మారింది. కాగితాలపై నోటీసులు ఇచ్చినట్లు కలరింగ్ ఇస్తూ, వాస్తవంగా ఎలాంటి కూల్చివేతలు చేపట్టకుండా అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా కొమ్ముకాస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయాల్సిన సర్కిల్, జోనల్ స్థాయి అధికారుల కనుసన్నల్లోనే ఈ వసూళ్ల దందా బహిరంగంగా సాగుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వ్యవస్థే కమీషన్ల కక్కుర్తిలో కూరుకుపోవడంతో కూకట్‌పల్లి సర్కిల్ అక్రమార్కులకు స్వర్గధామంగా తయారైంది. ఇప్పటికైనా బల్దియా ఉన్నతాధికారులు నిద్రలేవాలి. క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి అవినీతికి పాల్పడిన అధికారుల బండారం బయటపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

# కీసరలో భారీ రియల్ ఎస్టేట్ మోసం

- **నకిలీ పత్రాల ఆధారాలతో భూమిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్**

**కీసర, ఏప్రిల్ 17,(అక్షర గళం)**



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలో ఉన్న ఓ ప్లాట్ విషయంలో భారీ స్థాయి రియల్ ఎస్టేట్ మోసం కేసును పోలీసులు వెలుగులోకి తెచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్లాట్ నెం.235 (సర్వే నంబర్లు 263/పార్ట్ అండ్ 264, విస్తీర్ణం 200 చదరపు గజాలు) అసలు యజమాని గంగాధర వీరయ్య కాగా, ఆయన తన కూతురు లీలావతికి గిఫ్ట్ డీడ్ ఇచ్చారు. అనంతరం లీలావతి 2022 మార్చి 29న గంగి మల్లేష్‌కు ఆ స్థలాన్ని విక్రయించగా ఆయన కాంపౌండ్ వాల్ నిర్మించి స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ స్థలంపై బెదిరింపు కాల్స్ రావడంతో గంగి మల్లేష్ కీసర పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి (ఎ1) అసలు డాక్యుమెంట్లు దొరకడంతో తన సహచరులు గుడిబాటి రమేష్ రెడ్డి (ఎ3), తుమ్మల మధుకర్ రెడ్డి (ఎ4)లతో కలిసి కుట్ర పన్ని, అసలు యజమాని స్థానంలో మరో వ్యక్తి నచ్చు రామస్వామి (ఎ2)ను చూపిస్తూ 2004లో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించారు. తదుపరి ఆ నకిలీ పత్రాల ఆధారంగా పలువురికి భూమిని విక్రయిస్తూ భారీగా డబ్బులు సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఎ1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎ3 గుడిబాటి రమేష్ రెడ్డి, ఎ4 తుమ్మల మధుకర్ రెడ్డి లను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. మిగతా నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. భూములు కొనుగోలు చేసే ముందు అసలు పత్రాలను పూర్తిగా పరిశీలించాలని, పాత రిజిస్ట్రేషన్లు, యజమాని వివరాలను ధృవీకరించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ మేరకు కీసర పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

